www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 26 జులై 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



పట్టణంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని ఐయిదవ వార్డు వైఎస్ఆర్ నగర్ కాలనీలో శుక్రవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్య ప్రకాష్ ఇంటింటికి వెళ్లి మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలు, మోసపూరిత హామీలను ప్రజలకు వివరించారు.బాబును ఎప్పుడు నమ్మరా మోస మేనన్నారు. కార్యక్రమంలో 5 వ వార్డు కౌన్సిలర్ అమలదాసు లోవరాజు, పట్టణ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీధర్, కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



ఐదవ వార్డు ప్రజలతో మాట్లాడుతున్న సూర్య ప్రకాష్

వలసలే ఆధారం.. లేకుంటే బతుకు భారం

- నాడు బర్మా, నేడు గల్ఫ్ దేశాలకు వలస
- స్థానిక ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టని ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి గ్రామ ప్రజల అభివద్ధికి, విలాసవంతమైన జీవితాలకు ఉపాధి కోసం వెళ్లే విదేశీ వలసలే ఆధారంగా కనిపిస్తున్నాయి. సఖినేటిపల్లి గ్రామంతో ప్రారంభమైన వలసలు రాజోలు దీవి నుండి ఉభయగోదావరి జిల్లాలో ఎందరికో కుటుంబ పోషణగా మారాయి. ఈ ప్రాంతాల నుంచి ఎక్కువగా గల్ఫ్ దేశాలైన కువైట్, దుబాయ్, దోహా ఖతార్, ఇశ్రాయేలులతో పాటు మిడిల్ ఈస్ట్ లో ఉన్న అన్ని దేశాలు, సుమారు అన్ని ఖండాల్లో కూడా ఈ ప్రాంత వాసులు ఉపాధి కోసం వెళ్లారు. సఖినేటిపల్లి గ్రామాన్ని మినీ గల్ఫ్ గా పేరు ఉన్నప్పటికీ, ఈ గ్రామంతో పాటు జిల్లా అంతటి నుండి అన్ని మండలాలలో గ్రామాల నుండి కూడా కూడా ఆయా దేశాలకు ఉపాధి కోసం వెళ్ళిన వారు ఎందరో.

స్థానిక పెద్దల సమాచారం ప్రకారం వారి పూర్వికులు వందఏళ్ల క్రితమే అనగా 1920కి నాటికే అప్పటి బర్మా అనగా ప్రస్తుత మయన్మార్ దేశానికి కాలినడకన ఉపాధి కోసం వెళ్లారని కుటుంబాల చరిత్ర ఆధారంగా తెలుస్తుంది. రెండో ప్రపంచ యుద్ధం జరిగిన కాలంలో 1939 నుంచి 1945 సంవత్సరాలలో సఖినేటిపల్లి గ్రామంతో పాటు జిల్లాకు చెందిన పలు ప్రాంతాలకు చెందిన చాలామంది కాలినడకన పెద్ద పెద్ద పెట్టెలను నెత్తిన పెట్టుకొని సొంత గ్రామాలకు చేరుకున్న ఆధారాలు చాలామంది ఇండ్లలో ఇప్పటికీ 'బర్మాపెట్టెలు' రూపంలో సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. కొందరు బర్మా దేశంలోని స్థిరపడిపోగా మరికొందరు ఆ దేశానికి చెందిన మహిళలను ప్రేమించి వారితోపాటు యుద్ధ సమయంలో స్వగ్రామాలకు చేరుకున్నట్లు ఎన్నో ఆధారాలు ఉన్నాయి. రెండో ప్రపంచయుద్ధం తర్వాత బర్మా వలసలు నిలిచిపోయాయి.

1947 భారతదేశ స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత ఇవే గ్రామాల నుంచి మద్రాసు, బొంబాయి, కలకత్తా ప్రాంతాలకు యువకులు ఉపాధి కోసం వలసలు ప్రారంభమయ్యాయి. 1960 దశకం తొలినాళ్లలో సఖినేటిపల్లి గ్రామానికి చెందిన నాటి యువకులైన నల్లి ఆనందం, నల్లి డేవిడ్‌లు బొంబాయి హోటల్ లో పనిచేస్తుండగా కువైట్ దేశానికి చెందిన అరబ్ షేకులు వారిరువురిని పని నిమిత్తం కువైట్ కి తీసుకెళ్లడంతో అరబ్ దేశాలకు తొలివలసులు ప్రారంభమయ్యాయి. ఐతే సముద్రం దాటి పోరాదని ఆచారం ఉండడంతో అవకాశం ఉన్నప్పటికీ అరబ్ దేశాలకు వెళ్లేందుకు యువత సాహసించలేదు. ఆనందం, డేవిడ్ లు కొన్నేళ్ల తర్వాత తిరిగి స్వగ్రామమైన సఖినేటిపల్లికి రావడం ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో ఆకర్షితులైన గ్రామ యువత గల్ఫ్ దేశాలకు ఉపాధి నిమిత్తం వలస వెళ్లేందుకు ఆసక్తి చూపడంతో 70 దశకంలో సఖినేటిపల్లి గ్రామం నుంచి చెదురుమదురుగా వలసలు ప్రారంభం కాగా ఆ సమయంలో గ్రామం నుండి విదేశాలకు వెళ్లిన తొలి మహిళ గొల్ల వజ్రం, తదుపరి కాలంలో ఆమె మహిళా సర్పంచ్ గా గ్రామానికి సేవలందించారు. ఐతే 1980 తర్వాత యువతలో విపరీతమైన ఆసక్తి పెరిగి వందల సంఖ్యలో గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారు. ప్రస్తుత 2025 సంవత్సరం నాటికి ఉభయగోదావరి జిల్లాలల్లో ప్రజలు వేల సంఖ్యలో వివిధ దేశాల్లో ఉపాధి పొందుతున్నారు. నాటి తాతలు నుండి, నేడు వారి మనుమల వరకు మూడు తరాలుగా ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలసలు పైనే ఆధారపడుతున్నారు. అయితే విదేశాలకు వెళ్ళినవారు ఆర్థికంగా నిలదుకోవడంతోపాటు, పక్కా భవనాలు, స్థిరాస్తులతో కొందరు విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నప్పటికీ, అత్యధికులు ఆయా దేశాల్లో కార్మికులుగా పనిచేయడంతో కేవలం కుటుంబ పోషణకు మాత్రమే అక్కడ జీతాలు సరిపోతూ, కుటుంబాలకు దూరంగా జీవనం సాగిస్తున్నారు. కువైట్ దేశంలో సుమారు 10 వేలమంది, దుబాయిలో 4 వేల మంది, ఖతార్లో 5వేల వరకు, ఇశ్రాయేలులో సుమారు 5000 మందితో కలిసి మిడిల్ ఈస్ట్ లో సుమారు 30 వేల మంది రాజోలు నియోజవర్గానికి చెందినవారు వలస వెళ్లినట్లు అంచనా.

ప్రస్తుత కాలంలో యువత చదువులు పూర్తి చేసుకుని నిరుద్యోగులుగా మారిన వారు గల్ఫ్ దేశాలపై ఆసక్తి చూపకుండా స్వగ్రామల్లో ఏదైనా పని చేసుకుని బతకాలని ఆలోచనతో కనిపిస్తున్నారు. రాజోలు నియోజకవర్గం లేదా జిల్లాలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో గల్ఫ్ దేశాలను ఎంచుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. కోనసీమ జిల్లా పూర్తిగా వ్యవసాయ ధారితమే తప్ప పరిశ్రమలు, ఇతర ఉపాధి మార్గాలు లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని స్థానిక యువత తెలుపుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తే స్థానికంగా కుటుంబంతో కలిసి ఉంటూ జీవించాలని ఆశను వ్యక్తం చేస్తున్నారు.



కువైట్ లో రాజోలు ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐలు

వ్యాపారాలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు



స్థానికంగా భారీ పరిశ్రమలు ఇతర ఉద్యోగ మార్గాలు లేకపోవడంతో యువకులంతా విదేశాలు వెళ్లేందుకు ఎక్కువ ఆసక్తి చెబుతున్నారు. ప్రభుత్వం స్వయం ఉపాధిని ప్రోత్సహించేలా సొంత వ్యాపారాలకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తోంది. స్థానికంగా ఆక్వా రైతులకు, వ్యవసాయ రంగాలకు కార్మికుల కొరత తీవ్రంగా ఉంది. ఇతర జిల్లాల నుంచి వలస వచ్చిన కార్మికులు ఈ ప్రాంతంలో కూడా పనిచేస్తున్నారు.

- వీరా మల్లిబాబు, ఎంపిపి, సఖినేటిపల్లి మండలం

స్థానికంగా ఉద్యోగ అవకాశాలు వస్తే..



నేను కువైట్‌లో పనిచేస్తున్నా. మా పూర్వీకుల నుంచి గల్ఫ్ దేశాల్లో పనిచేస్తూ మాతరం వారిని చదివించారు. స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లేక, ఏదైనా చిన్న ఉద్యోగాలు పనిచేసినా ఆర్థిక సమస్యలు, పలు కారణాలతో ఎక్కువగా విదేశాలపై ఆధారపడు తున్నాం. మా తరువాత తరం వారైనా విదేశాలకు వలసపోకుండా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు వస్తే వారి కుటుంబాలతో జీవనం సాగించాలని కోరుకొంటూ, ప్రభుత్వాలకు విన్నవించుకొంటున్నాం.

–ఇంజేటి శామ్యూల్ రాజ్, ఎన్ఆర్ఐ, కువైట్

ఎరియర్స్ బకాయిల విడుదలకు డిమాండ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఎరియర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దాల బాపూజీ డిమాండ్ చేశారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణలో పిఎస్ వి ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగినది.ఈ సమావేశానికి బాపూజీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగుల హక్కులను కాలరాసే విధంగా పని గంటల పెంచుతూ తీసుకువచ్చిన జిఒను తక్షణమే వెనక్కి తీసుకోవాలని,పే రివిజన్ కమిషన్ (పిఆర్‌సి)ని ఏర్పాటు చేయాలని, పెండింగ్ డిఎ(డియర్నెస్ అలవెన్స్) బకాయిలు రూ.25 వేల కోట్ల ల బకాయిలను ప్రభుత్వం తక్షణ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ,పట్టణ ప్రాంతాల సచివాలయ ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయించు కుంటున్నారని ఈ విధానాలను మానుకోవాలని లేని పక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రాపర్టీ టాక్స్, ఫీల్డ్ వర్క్ పేరుతో నిర్బంధంగా పనిచేయడం ఉద్యోగుల హక్కుల కాలరాయుడమేనన్నారు. మరో అతిథి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మల్లి బాబు మాట్లాడుతూ ఈనెల 26, 27 తేదీలలో విజయవాడలో జరుగు ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కె వీరబాబు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు, సర్వీస్ రూల్స్ సమస్యలపై డిపార్ట్మెంట్ల వారీగా అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా కోశాధికారి ఎస్.రాజ్ కుమార్ మాట్లాడుతూ అన్ని శాఖలలోని ఉద్యోగులంతా ప్రభుత్వ ఉద్యోగుల సంఘంలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. అనంతరం ముమ్మిడివరం తాలూకా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. తాలూకా అధ్యక్షుడిగా జిఎస్‌విడి.ప్రసాద్ (వైద్య ఆరోగ్య శాఖ), సెక్రటరీగా రెడ్డి సుబ్రమణ్యం (రెవెన్యూ శాఖ), అసోసియేట్ అధ్యక్షునిగా ఎం.నూకరత్నం (స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ), ఉపాధ్యక్షులుగా డాక్టర్ బి.పూజ(వైద్య ఆరోగ్య శాఖ), టి.సుజాత, డి.సువర్ణ రాజు(ఎక్సైజ్ శాఖ) ఎం స్టీవెన్, కోశాధికారిగా డి. మహేష్ (రెవిన్యూ శాఖ), సహాయ కార్యదర్సులుగా ఎం. రమేష్ (అగ్నిమాపక శాఖ), సిహెచ్. లలిత లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల అధికారిగా జిఇఎ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్(స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ) వ్యవహరించారు. నూతన కమిటీని పలువురు అభినందించారు.




మాట్లాడుతున్న ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాపూజీ

సొసైటీల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సొసైటీల అభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మండలంలోని ఠాణేలంక సొసైటీ ఛైర్మన్‌గా గోదశి పుండరీష్ (జనసేన పార్టీ) శుక్రవారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గుద్దటి జమ్మి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ సొసైటీల అభివద్ధికి కొత్తగా ఏర్పడిన పాలక వర్గం, ఛైర్మన్‌లు కషి చేయాలన్నారు. డిసిసిబి ఛైర్మన్ రామస్వామి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లోని సొసైటీల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఓగూరి భాగ్యశ్రీ, చెల్లి అశోక్, గుత్తుల సాయి, గోదశి నాగేశ్వరరావు, తాడి నరసింహారావు,గొలకోటి దొరబాబు, దాట్ల పథ్వీరాజ్, దూడల స్వామి, కర్రా దుర్గాప్రసాద్, ముత్యాల జయ లక్ష్మి, బద్రి రమ, విత్తనాల అర్జున్, గిడ్డి రత్న శ్రీ, చవటపల్లి శ్రీను, గణేశుల బ్రహ్మానందం, పొద్దోకు బాలు, అడబాల సతీష్, ముమ్మిడివరం డిసిసిబి మేనేజర్ ఏరుబండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఠానేలంక సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో ఎంఎల్ఎ దాట్ల

కుట్టు శిక్షణతో భరోసా

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వం మహిళల ఆర్థిక భరోసా కోసం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎ..రాజు తెలిపారు. మండలంలోని చొప్పెల్ల ఉచిత కుట్టు శిక్షణ(టైలరింగ్) కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులు నిర్వహించే లీడర్లకు పలు సలహాలు, సూచనలు అందజేసి విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే శిక్షణలో పాల్గొనే మహిళలు పరిపూర్ణమైన టైలర్లుగా గుర్తింపు పొందాలన్నారు. అలాగే వారు సొంత వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ఆర్థిక స్థిరత్వాన్ని పొందాలన్నారు. అనంతరం శిక్షణకు వచ్చే మహిళల హాజరు శాతాన్ని పరిశీలించి 70 శాతం హాజరు తప్పక ఉండాలని, లేనిపక్షంలో వారికి లబ్ధి చేకూరదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శబరి, గుమస్తా శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

28న గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్

ప్రజాశక్తి - అల్లవరం

గోడి గురుకుల బాలికల పాఠశాల నందు ఐదవ, పదవ తరగతి, సీనియర్ ఇంటర్ ఎస్‌సి కేటగిరీలో మిగిలిన సీట్లు కొరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి.శివ ప్రవీణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి 9, బైపిసి 9, పదవ తరగతి నాలుగు, ఇదవ తరగతి 41 సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ఆధార్ కార్డు, సర్టిఫికెట్లతో ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్ల కొరకు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల లోపు హాజరు కావాలని ప్రిన్సిపల్ తెలిపారు.

కార్టూ'నిజం'



వేధింపులపై విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు

ప్రజాశక్తి - ఐ.పోలవరం

కేశనకుర్రు గ్రామ పంచాయితీ పరిధిలోఉన్న అల్లూరివారి చెరువులో ఉన్న ప్రభుత్వ స్కూల్ లో శానిటేషన్ వర్కర్ గా పనిచేసున్న లింగం ఉషారాణి ని విద్యాకమిటీ ఛైర్మన్ గెద్దాడ దుర్గాప్రసాద్ అనే వ్యక్తి నన్ను రాజకీయంగా అనేక ఇబ్బందులు పెడుతున్నాడని శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి కొండారెడ్డి కి పిర్యాదు చేశారు.ఈ విషయంపై ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పని పూర్తిచేస్తున్నాని,ఈ మధ్యకాలంలో నన్ను ఎదో విదంగా తొలగించాని,నాపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు.విద్యాకమిటీలో తీర్మానం చేసి తొలగించే ప్రయత్నం చేస్తున్నారని నాకు ఈ విషయం తెలియడంతో వెంటనే మండల విద్యాశాఖ అధికారి వద్దకు వచ్చి వినతి పత్రం అందజేశారని ఆమె అన్నారు. ఈమె వెంట మండల నాయకులు లక్ష్మీదేవి,గంగాభవాని,ఇళ్ల సూరిబాబు,సూర్య కుమారి, భద్రావతి పాల్గొన్నారు.



ఎంఇఒకు వినతి పత్రం అందజేస్తున్న శానిటేషన్ వర్కర్స్

రౌడీయిజాన్ని అరికట్టాలి

- మంత్రి సుభాష్‌కు దళిత సంఘాల హెచ్చరిక
- ప్రభుత్వం న్యాయం చేయకపోతే ప్రతి దాడులకు దిగుతాం

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాకు చెందిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండదండలతో మంత్రి అనుచరులు చేస్తున్న రౌడీయిజాన్ని అరికట్టాలని దళిత నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయం జరగని పక్షంలో దళితులంతా యాక్షన్ ఫోర్స్‌గా మారి ప్రతి దాడులకు దిగుతామని దళితులపై దాడులు చేస్తున్న తన అనుచరులను మంత్రి సుభాష్ అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. జిల్లాలో ఈ మధ్యకాలంలో మంత్రి సుభాష్ అనుచరులు దళితులపై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో 22 మండలాల దళిత ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం శుక్రవారం బుద్ధ విహార్‌లో డి.బి.లోక్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ వాసంశెట్టి సుభాష్ మంత్రి అయిన తర్వాత అమలాపురం జిల్లాలో మంత్రి అండ చూసుకుని రౌడీయిజం రాజ్యమేలుతుందని దీనిని అరికట్టాల్సిన రాష్ట్ర మంత్రి సుభాష్ రౌడీలకు వత్తాసు పలకడం సిగ్గుచేటని ఆరోపించారు. తన అనుచర వర్గం దళితులపై దారుణమైన దాడులకు దిగుతుంటే ఖండించాల్సిన మంత్రి అర్థం లేని మాటలు మాట్లాడడం అన్యాయమని అన్నారు. జిల్లాలో మంత్రి అనుచర వర్గం దళితులపై చేస్తున్న దాడులకు మంత్రి సుభాష్ పూర్తి బాధ్యత వహించాలని రాష్ట్ర మంత్రిగా దళితులకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దళిత యువకుడు ధోనిపాటి మహేష్ కుమార్ దాడి కేసులో నిందితులందరి రౌడీ షీట్ ఓపెన్ చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఉద్యోగుల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన మంత్రి సుభాష్‌కు చెందిన రాయల్ కళాశాల గుర్తింపును రద్దుచేసి కళాశాల ప్రిన్సిపల్ గుత్తుల విజయకుమార్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్‌పి కృష్ణారావును కలిసి జిల్లాలో దళితులపై దాడులు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డి.బి.లోక్, కన్వీనర్ జంగా బాబురావు, కార్యదర్శి ఇసుక పట్ల రఘుబాబు, గొల్లపల్లి డేవిడ్ రాజు, కోకన్వీనర్ రేవు తిరుపతిరావు, గెడ్డం సురేష్ బాబు, కొంకి రాజమణి, పెనుమాల చిట్టిబాబు, సాపే బాలరవి తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో నిరసన తెలుపుతున్న దళిత నాయకులు

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ సంయుక్తంగా, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లకు ప్రకృతి వ్యవసాయం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రామచంద్రపురం, సహాయ వ్యవసాయ సంచాలకులు బి.నాగ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ ప్రకృతి వ్యవసాయంలో శాస్త్రీయత గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా 365 రోజులు భూమిని పంటలతో కప్పి ఉంచడం, వ్యవసాయంలో మహిళా సంఘాల పాత్ర గురించి వివరించారు. క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించడం) మోడల్ ఫీల్డ్ విజిట్ చేయడం, విఎఎలు, విహెచ్ఎలకు మోడల్‌లో 20 సెంట్లు భూమిలో పలు రకాల కూరగాయలను క్రమ పద్ధతిలో నాటుకోవడం ద్వారా రైతుకు మంచి అదనపు ఆదాయం లభిస్తుందని తెలియజేశారు. దంగేరు గ్రామంలో ప్రకతి వ్యవసాయంలో అతి ముఖ్యమైన ఇన్పుట్ తయారీ విధానాలను, ప్రకృతి వ్యవసాయం చేయడానికి మూలాధారమైన ఘనజీవామృతం, ద్రవ జీవ అమతం, పంట వత్తికారకాలు, చీడ పీడలను నివారించుటకు అవసరమగు కషాయాల తయారీ విధానాలను వివరించారు. శిక్షణ ద్వారా గ్రామ స్థాయిలో పనిచేస్తున్న విఎఎలు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలపై నైపుణ్యతను పెంపొందించు కొని ఉపయోగించుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కె.గంగవరం వ్యవసాయ అధికారి సద్గురి మూర్తి, జిల్లా వనరులు కేంద్రం ఎఒ మనోహర్, రామచంద్రపురం ఎఒ మణిదీప్, సత్యనారాయణ, అనూష, ప్రసాద్, బాబురావు డివిజన్ ఇంచార్జి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారుల ఆధునికీకరణకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - అంబాజీపేట

గ్రామీణ రహదారుల ఆధునీకరణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. ఇసుకపుడిలో సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావు ఆధ్వర్యంలో రూ.1.25 కోట్లు వ్యయంతో 1.7 కిలోమీటర్ల పొడవు సిసి, బిటి రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఎంఎల్ఎ శంకుస్థాపన చేశారు. గత అయిదేళ్ల నుంచి ఈ రహదారి దుస్థితి, ప్రజలు అవస్థలు ఎంఎల్ఎ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు మంజూరుకు కృషి చేశారు. ఎంఎల్ఎకు ఈ సందర్భంగా గ్రామస్తులు తరపున సర్పంచ్ మోహన్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ రహదారి ఆధునికీకరణతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడి మైలురాయిగా నిలుస్తుం దని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణను పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఎంపిటిసి సమాఖ్య ఎం.ప్రశాంత్, కూటమి నాయకులు డివివి.సత్య నారాయణ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, పెదిరెడ్డి వెంకటేశ్వరరావు, పళ్ల శ్రీను, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, చిన్నం విజయరావు, కూటమి నాయకులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బిటి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ, సర్పంచ్

సేవలతోనే అధికారులకు గుర్తింపు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఉద్యోగులు ఉత్తమ సేవల ద్వారా గుర్తింపు తెచ్చుకుని ప్రజల మనసులో చిరస్థాయిగా నిలుస్తారని, వారు చేసిన సేవలు వారికి గుర్తింపును తీసుకువస్తాయని మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని అన్నారు. రామచంద్రాపురం మండలం కాపవరం గ్రామంలో సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్పర్, అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు వేరే మండలాలకు బదిలీ కావడంతో గ్రామానికి అందించిన సేవలు గుర్తుగా వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని పాల్గొన్నారు. బదిలీపై వెళుతున్నా వారందరినీ పూలమాలలతోను దుశ్శాలువాలతోను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాపవరం సర్పంచ్ మంగదేవి, ఎంపిటిసి సభ్యుడు రెడ్నం సతీష్, తాటిపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్ అగ్రికల్చరల్ ఎఒ మణిద్వీప్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఉద్యోగులను సన్మానిస్తున్న రామచంద్రపురం ఎంపిపి భవాని

నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - కొత్తపేట

నియోజకవర్గంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివద్ధి పనులు జరుగుతున్నాయని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. సుపరి పరిపాలనలో తొలి అడుగు లో కార్యక్రమంలో భాగంగా కొత్తపేట మండలం గంటి గ్రామంలో ఆయన అధికారులు, కూటమి నాయకులతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గంలో రూ.40 కోట్లకుపైగా రోడ్ల అభివృద్ధి, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయం అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. రూ.కోట్ల నిధులు వెచ్చించి భక్తులకు అనేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.రూ.33 కోట్లతో ఆర్‌డబ్ల్యూఎస్ మంచినీటి సరఫరాకు 14 వాటర్ ట్యాంకర్ నిర్మాణం వాటర్ పైపులైన్లు బోర్ కలెక్షన్ జలజీవన్ మిషన్ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ద్వారా ఇంటింటికి మంచినీటి సరఫరా రూ.15 కోట్లతో ఆర్‌అండ్‌బి రోడ్ల గోతుల పూడ్చుట, వంతెనలు మరమ్మతులు, ఉపాధి చట్టం ద్వారా సుమారు రూ.35 కోట్లతో నియోజకవర్గంలో పలు సిసి రోడ్లు, డ్రెయిన్లు, గ్రామీణ మౌలిక సదుపాయాలు సుమారు రూ.3 కోట్ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించారు. ఇవి కాక మరో రూ. 100 కోట్లు నియోజకవర్గ అభివృద్ధి కొరకు పలు ప్రతిపాదనలు పంపించినట్లు ఎంఎల్ఎ సత్యానందరావు తెలిపారు.



సుపరిపాలనలో పాల్గొన్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు



ర్యాలీలో మాట్లాడుతున్న డాక్టర్ సాయి కిషోర్

క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఆలమూరు

క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ డి.సాయి కిషోర్ అన్నారు. చింతలూరులో 'టిబి ముక్తి భారత్ అభియాన్' క్యాంపు ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా టిబి ముక్తి భారత అభియాన్ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ కార్యక్రమం పై ప్రజలకు క్షయ వ్యాధి పట్ల ర్యాలీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల అందరూ ప్రతి ఒక్కరూ అజాగ్రత్తగా ఉండవద్దన్నారు. ఇది ఒక అంటువ్యాధి అని ఆయన అన్నారు. ఏ వ్యక్తికైనా రెండు వారాల నుంచి దగ్గు జ్వరం రావడం, చాతిలో నొప్పి సాయంత్రం పూట చెమటలు పట్టడం, ఒక్కొక్కసారి దగ్గినప్పుడు రక్తం పడటం, ఆకలి మందగించడం, శరీరం క్రమేపి బరువు కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వీటిలో ఏ ఒక్క లక్షణం కనిపించిన స్థానిక గవర్నమెంట్ ఆసుపత్రిలో ల్యాబ్ నందు సంబంధిత ఉచిత కళ్లి పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలన్నారు. ఏమైనా క్షయ వ్యాధి లక్షణాలు కనబడినట్లయితే వారిని ఆ వ్యాధిగ్రస్తులుగా గుర్తించటం జరుగుతుందన్నారు. అలాంటి వారికి పూర్తి కాల చికిత్స ఆరు నెలల పాటు నాలుగు రకాల మందులతో పూర్తిగా వ్యాధిని తగ్గించవచ్చునని ఆయన తెలిపారు. వ్యాధిగ్రస్తునకు ఆరు నెలల మందులతో పాటు నిక్షయ పోషణ యోజన కింద ప్రభుత్వం నెలకు రూ.1000 చొప్పున ఆరు నెలలు మొత్తం మీద రూ.6 వేల అందజేస్తుందన్నారు. దీంతో మంచి పోషకాహారం తీసుకుంటూ వ్యాధి తొందరగా తగ్గే విధంగా రోగుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ కెయస్‌వి.రమణ, శ్రీనివాసరావు, సిహెచ్‌ఒ ఎంఎస్ఎన్.రెడ్డి, డిప్యూటీ హెచ్ఇఒ రాజా హక్కుల, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

అంతర్వేదిలో పూజలు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

అంతర్వేదిదేవస్థానం నందు శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భముగా రాజ్యలక్ష్మి తాయారు అమ్మవారి సన్నిధిలో సామూహిక వరలక్ష్మి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలు చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

గంజాయితో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఒక వ్యక్తిని పోలీసులు అదుపులో తీసుకుని అతని వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం. మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద గంజాయి ఉందన్న విశ్వసనీయ సమాచార మేరకు ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో శుక్రవారం దాడులు నిర్వహించారు. అతని వద్ద నుంచి 470 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

బదిలీలు పొందిన ఉపాధ్యాయుల వేతనాలు చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 26 సాయంత్రం రాజమండ్రి డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ తెలిపారు. బదిలీ పొందిన ఉపాధ్యాయుల వేతనాల చెల్లింపులో జరుగుతున్న తాత్సారం, తలకు మించిన బోధనేతర కార్యక్రమాల రద్దు వంటి సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

డ్రై డే ఫ్రైడేపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి, ఆశ వర్కర్లు గ్రామంలో పర్యటించారు. మలేరియా, విషజ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పూల కుండీలు, టైర్లు, నీటి కుంటల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమ తెరలు వాడాలని, కలుషితమైన నీటి నిల్వల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహనా కల్పించారు. ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవాలని, అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో చాగల్లు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మనోజ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రీ సర్వేపై గుడ్డిగూడెంలో గ్రామసభ

ప్రజాశక్తి - గోపాలపురం

రీ సర్వేలో అభ్యంతరాలు ఉంటే 15 రోజుల లోపు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ కె.అజయ్ బాబు శుక్రవారం తెలిపారు. మండలంలోని గుడిగూడెం గ్రామంలో రీసర్వే ప్రక్రియ పూర్తయిందన్నారు. దీనిపై శనివారం ఉదయం 10 గంటలకు గుడ్డిగూడెంలో సచివాలయం వద్ద గ్రామసభ నిర్వహిస్తామ న్నారు. సచి వాలయం వద్ద డ్రాఫ్ట్ ఆర్ఒఆర్ పబ్లికేషన్ చేస్తామన్నారు.

జాయింట్ భూములను విభజించుకునే అవకాశం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలో రీసర్వే పూర్తయిన గ్రామాలలో వెబ్ ల్యాండ్ 2.0లో జాయింట్ పట్టాదారులుగా నమోదైన భూ యజమానులు, తమ భూములను వ్యక్తిగతంగా విభజించుకునేందుకు 2025 డిసెంబర్ 31 వరకు అవకాశం కల్పించారని తహశీల్దార్ కె.అజయ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ విభజన కోసం సాధారణంగా వసూలు చేసే రూ.500 రుసుమును పూర్తిగా మాఫీ చేశారన్నారు. భూ యజమానులు కేవలం రూ. 50 నామమాత్రపు దరఖాస్తు రుసుమను గ్రామ సచివాలయంలో చెల్లించి, ప్రభుత్వం జీవో ఆర్ టి నెంబర్ 755 ప్రకారం ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ ప్రత్యేక అవకాశం ద్వారా జాయింట్ పట్టాదారులు తమ భూములను విడిగా నమోదు చేసుకుని, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతను పొందొచ్చన్నారు.

పెరవలి : మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో వెబ్ లాండ్ 2.0 లాగిన్ లో జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన భూ యజమానులు తమ భూములను వ్యక్తిగతంగా విభజించుకునేందుకు డిసెంబర్ 31 వరకు అవకాశం ఉన్నదని తహశీల్దార్ కె.నిరంజన్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ట్రైనింగ్ ఎస్ఐ విధుల్లో చేరిక

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు పోలీస్ స్టేషన్‌లో 15 రోజుల ట్రైనింగ్ నిమిత్తం ప్రొబేషనరీ ఎస్ఐ డి.ఆంజనేయులు బాబు శుక్రవారం విధుల్లో చేరారని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. జిల్లాకు నూతనంగా 15 మంది ఎస్ఐలకు ట్రైనింగ్ కోసం వచ్చారన్నారు. ఇందులో భాగంగా ఆంజనేయులు చాగల్లుకు వచ్చారన్నారు. 15 రోజులు పాటు ఆయన వివిధ విభాగాల్లో శిక్షణ పొందుతారన్నారు.

ముళ్లపూడికి శతాబ్ధకాల గౌరవ పురస్కారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తణుకులోని ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ముళ్లపూడి నరేంద్రనాథ్‌కు శతాబ్ద కాల గౌరవ పురస్కారంను సుగర్ టెక్నాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి అందుకున్నారు. నరేంద్రనాత్ భారతీయ చక్కెర, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి, పురోగతికి ఆయన జీవితకాల అంకిత భావానికి అత్యుత్తమ సహకారానికి, అచంచలమైన నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. ఈ నెల 24న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 83వ సుగర్ టెక్నాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సెంటినియల్ కన్వెన్షన్‌లో ఆయన ఈ పురస్కారం అందుకున్నారు.

నేడు ఎస్‌సి కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెరవలి

మండలం ఖండవల్లి గ్రామంలో ఎస్‌సి కమ్యూనిటీ హాల్‌కు నేడు శంకుస్థాపన జరుగనుంది. ఈ కార్యక్రమానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు పాల్గొంటారని టిడిపి మండల అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ (శ్రీను), డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ రవివర్మ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొడ్డు రామాంజనేయులు తెలిపారు ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు విధిగా హాజరు కావాలన్నారు.

రహదారులు ఇలా.. రాకపోకలు ఎలా?



కరకట్ట నుంచి అప్పనపల్లి బాడవ వెళ్లే రహదారిలో కరకట్ట ర్యాంపు

గ్రావెల్ రహదారికి నోచుకోని కరకట్ట

వర్షాలు, వరదలు సమయాల్లో లంక గ్రామాల ఇక్కట్లు

ప్రజాశక్తి - మామిడికుదురు

లంక గ్రామాలను ఆనుకుని వైన తేయ నదీ తీరంలో ఉన్నకుడి కరకట్టను విస్తరించిన తరువాత దశ పనులు పూర్తి చేయకపోవడంతో ఆశించిన ప్రయోజనం నెరవేరకుండా పోయింది మట్టి మార్గం కాస్త వర్షంతో బురదమయముగా మారుతుండడంతో వర్షాలు, వరదలు సమయాల్లో లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వాటిపైన వేసవిలో రాకపోకలకు ఇబ్బందులు లేకపోయిన వర్షాలు ఆరంభం కావడంతో వెతలు మొదలయ్యాయి కరకట్ట దిగువనున్న పెదపట్నం,పెదపట్నం లంక, అప్పనపల్లి, బి.దొడ్డవరం, పాశర్లపూడి పల్లవ పాలెం, పాశర్లపూడిలంక ప్రాంతాలలో కరకట్ట నానుకుని ఉన్న ఆ ప్రాంత వాసులు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు కరకట్టపై



బురదమయంగా మారిన పెదపట్నం కరకట్ట రహదారి

బురదతో, కల్వర్టుల పైకి మట్టి జారిపోతుండటంతో వాహనాలు జారిపోయి దుర్భర దుక్షితి నెలకొంది గ్రావెల్ రోడ్ వేసి రాకపోకలకు ఇబ్బందులు లే కుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రాంత వాసులు ప్రజాపతినిధులుకు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

మండల కేంద్రానికి చేరే మార్గమేది...



అప్పనపల్లి బాడవ వాసులు, పెదపట్నం రాకపోకలు సాగించాలన్న ఈ రెండు ప్రాంతాల వాసులు మండల కేంద్రమైన మామిడికుదురు రావాలన్న కరకట్ట బురద మయంగా మారడంతో అవస్థ పడుతున్నాం పెదపట్నం వెళ్లాలంటే మామిడికుదురు నగరం మీదుగా సుమారు ఆరు కి.మీ చుట్టూ తిరిగి అవస్థ పడుతున్నాము కరకట్టపై కిలోమీటర్ మేర గ్రావెల్ రోడ్డు నిర్మింస్తే దురాబారం మరింత తగ్గుతుంది ప్రజాప్ర తినిధులు కరకట్టపై గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి దృష్టి సారించాలి. **-కంకిపాటి హేమంతరావు, అప్పనపల్లి బాడవ**

మండల కేంద్రానికి రాకపోకల అవస్థలు



పెదపట్నంలంక, అప్పనపల్లి, బి దొడ్డవరం ప్రాంత వాసులు మండల కేంద్రమైన మామిడి కుదురుకు రావాలంటే అప్పనపల్లి బాడవ రహదారి దగ్గర మార్గం. ఈ రహదారిలో కాజ్ వే వద్ద నుంచి కరకట్ట పై వంతెన వరకు సుమారు 200 మీటర్ల మేర గ్రావెల్ రోడ్డు నిర్మిస్తే మూడు లంక గ్రామాల ప్రజలకు అవస్థ తప్పుతుంది. కరకట్ట నుంచి దిగే ర్యాంపు బురదమయంగా మార డం తో వాహనాల జారిపోయే ప్రమాదాలు ఉంది. ప్రజా ప్రతినిధులు ఈ రోడ్డు నిర్మాణము పై దృష్టి సారించాలి. **-మేడేపల్లి చిన్న సత్యనారాయణ, అప్పనపల్లి**

ప్రజాపతినిధులు దృష్టి సారించాలి

నాగులంక నుంచి గోగన్నమఠంశివారువరకు వైనతేయ కుడికరకట్ట సుమారు 29 కిలోమీటర్ల విస్తరించి ఉందిఇందులో 20 కిలోమీటర్లు మేర ఆధునీకరించారు పెదపట్నం, పాశర్లపూడి శ్రీరామ్ పేట, పాశర్లపూడి లంక, లూటుకుర్రు ఆదుర్రు ప్రాంతాలలో మధ్య మధ్యలో కొంతమేర సమాంతరముగా గట్టు నిర్మించాల్సి ఉంది దీనికితోడు పలుచోట్ల ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టాల్సి ఉంది విస్తరణ పూర్తయిన చోట్ల గ్రావెల్ తో రహదారులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉన్న కరకట్ట మధ్యలో అక్కడక్కడ విస్తరణ పనులు చేపట్టకపోవడంతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు పనులు నిలిచిపోయాయి ప్రజా ప్రయోజనం లేని ఆదురు నుంచి నుంచి గోగన్నమఠం వరకు మాత్రమే గ్రావెల్ రోడ్డు వేశార. ఈ రోడ్డుకిరువైపులా తుమ్మ చెట్లు మూసి వేయడంతో ఆ దారి కూడా ప్రయోజనం లేకుండా పోయింది. పలుచోట్ల గట్లు దిగజారిపోతున్నాయి. దీంతో ప్రజలు రాకపోకలన్నీ కరకట్ట మీదుగానే జరుగుతున్నాయి. వర్షాలకు బురదమయంగా మారింది. వర్షాలు ఇలాగే ఉంటే ఇది నడవడానికి కూడా పనిచేయదని ప్రజలు వాపోతున్నారు.

ప్రత్యేక దృష్టి పెట్టాలి..

వరద ఉధృతి ఎక్కువగా ఉంటే లంక గ్రామాల వరద బాధితులు తమ పశువులను కరకట్ట పైకి తరలించాల్సి ఉంది కరకట్ట బలోపేతానికి అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెదపట్నం నుంచి లూటుకుర్రు శివారు బాడి లంక మీదుగా ఆదుర్రు వరకు విస్తరించిన 12 కిలోమీటర్ల మేర ఏటుగట్టు పై ఎక్కడా రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం వర్ష కాల సీజన్ 4 మాసాలు రాకపోకలు స్తంబించి పోయి లంక వాసులకు అవస్థలు తప్పడం లేదు.

రావులపాడు హైస్కూల్లో నో బ్యాక్ బెంచ్

ప్రజాశక్తి- రావులపాలెం

రావులపాడు హైస్కూల్ ఉన్నత పాఠశాలలో బ్యాక్ బెంచ్ ఆనవాయితీకి స్వస్తి పలికి యు ఆకారంలో మార్చే విధానాన్ని శుక్రవారం ప్రారంభించారు. సాధారణంగా సరిగ్గా చదవని అల్లరి బాగా చేసేవారిని బ్యాక్ బెంచ్ లో కూర్చుండ బెట్టే ఆనవాయితీకి స్వస్తి చెప్పి ఆధునిక కాలంలో విన్నుతంగా ఆలోచిస్తున్నారు ఉపాధ్యాయులు. విద్యార్థులు కూర్చేనే బెంచీలు యు ఆకారంలో మార్చే పద్ధతి మొదలుపెట్టారు. గతంలో ఇదే తరహా క్లాసులు కేరళలో మొదటి ప్రయోగంగా చేపట్టగా అది మంచి రిజల్ట్ తీసుకొస్తే ఇటీవల కాలంలో తిరుపతి జిల్లాలో ఈ తరహా ప్రయోగం చేసి సక్సెస్ అయ్యారు. ఈ విధానం ద్వారా బ్యాక్ బెంచ్ అనే విధానం కు స్వస్తి చెప్పి యు ఆకారంలో విద్యార్థులను సిట్టింగ్ ఏర్పాటు చేసి విద్యాబోధనను ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్నామని తద్వారా మంచి ఫలితాలు రాబడతామని దీంతో విద్యార్థులు మానసిక పరిస్థితిని తెలుసుకొని అందరితో సమానంగా పోటీపడి చదివేటట్లు వినూత్న తరహా ప్రయోగం చేపట్టామని హెచ్ఎం మధుసూదనరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రయోగాత్మకంగా యు ఆకారంలో సిట్టింగ్ ఏర్పాటు చేసి ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ తరహా విద్యాబోధన మంచి ఫలితాలను ఇస్తుందనడంలో సందేహం లేదని మండల పరిధిలోని అన్ని పాఠశాలలో త్వరలోనే ఈ తరహా విద్యాబోధనకు ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్ట సత్యవతి బాబ్జి ఉపాధ్యాయులు కెవి.శేఖర్, జివి.గిరి, జ్యోతిబసు, సత్యవతి, శ్యామల, వీరవేణి, మేరీ జోన్స్, ఆంజనేయులు, సుజాత, వెంకటలక్ష్మి, గోపాలకృష్ణ, పద్మజ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



నో బ్యాక్ బెంచ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఒ

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కపిలేశ్వరపురం మండలం నేలటూరు గ్రామంలో ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సంధర్భంగా జల్ జీవన్ మిషన్ గ్రాంటు రూ.66.62 లక్షలతో నిర్మించిన 60 వేల లీటర్లు సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ను, 2500 మీటర్లు మేర హెచ్‌డిపిఇ పైపు లైన్లు, 250 ట్యాప్ కనెక్షన్లను, ఎంఎల్ఎ వేగుళ్ల ప్రారంభోత్సవం చేశారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4.50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



నేలటూరులో ట్యాప్ కనెక్షన్లను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

'పళ్ల స్వామి' ఛైర్‌పర్సన్‌గా వెంకటలక్ష్మి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పళ్లస్వామి రిటీస్ ఛైర్‌పర్సన్‌గా పళ్ల వెంకటలక్ష్మి శుక్రవారం స్వీకారం చేశారు. మండలంలోని పల్లవారిపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పళ్లస్వామి చారిటబుల్ ఛైర్‌పర్సన్‌గా పళ్ల వెంకటలక్ష్మి, పాలకవర్గంచే దేవాదాయ శాఖ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ గంగాభవాని, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సమక్షంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, గుద్దటి జమ్మి, తాడి నరసింహారావు, దాట్ల పృథ్వీరాజు, చిక్కాల అంజిబాబు, దంగేటి శ్రీనివాస్, గుద్దటి వీరస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎంఎల్ఎ సుబ్బరాజు

గురుకుల పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్‌గా శకుంతల

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్‌గా పాటి శకుంతల శుక్రవారం భాద్యతలు చేపట్టారు. ఇన్‌చార్జి ఇప్పటి వరకు ఇక్కడ ప్రిన్సిపల్‌గా భాద్యతలు నిర్వహించిన గంగా భవాని బదిలీపై జంగారెడ్డి గూడెం గురుకుల పాఠశాలకు వెళ్లారు. దీంతో ఇన్‌చార్జి ప్రిన్సిపల్‌గా శకుంతల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ నల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దాకే స్వరూప, మాజీ ఛైర్మన్ వడ్డి శ్యామ్‌ప్రసాద్, వీధి చంటిబాబు, ఎంవి.సూర్యం, కొండేపూడి చంద్రశేఖర్, అన్నవరం, ఎన్‌వి.సత్యనారాయణ, జి.శ్రీనివాస్, కె.కిరణ్ కుమార్, డి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌ఛార్జి శకుంతలకు సత్కారం

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్

జె బ్రాండ్ లిక్కర్‌తో పెరిగిన లివర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య

రాజహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

వైసిపి పాలనలో కల్తీ మద్యంతో జగన్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని జె బ్రాండ్ల చీప్ లిక్కర్ వల్ల మద్యం సేవించిన ఎన్నోవేల మందికి లివర్ చెడిపోయింధని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గత సర్కారు హయాంలో తాగిన చీప్ లిక్కర్ వల్లే లివర్ వ్యాధి గ్రస్తుల సంఖ్య పెరిగిందని వైద్యులు సైతం చెబుతున్నారన్నారు. ఆర్యాపురం టింబర్ మర్చంట్స్ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పలువురికి సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక తాను ఇంతవరకు 149 మందికి సిఎం సహాయ నిధి ద్వారా రూ.1,99,17,774 చెక్కులు పంపిణీ చేశామని ఇప్పుడు 23 మందికి రూ.11,65,449 విలువ చేసే చెక్కులను అందించానన్నారు. మొత్తం 172 మందికి రూ. 2,10,83,223 అందించామని ఆయన వివరించారు. పెండింగ్‌లో ఉన్న మరో 64 మందికి రూ. 2,55,72,710 అందించాల్సి ఉందన్నారు. వీరిలో లివర్ వ్యాధి గ్రస్తులే ఎక్కువ మంది ఉన్నారాన్నరు. దీనిని కారణం జగన్ పాలనలో గత ఐదు సంవత్సరాలుగా ఏపీలో కల్తీ మద్యం విక్రయాలేనని ఆయన అన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్న మాటలు కాదని, రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారని ఆయన తెలిపారు. జగన్‌కు స్కాంలు కొత్త కాదని, మద్యం నగదు అమ్మకాలు జరిపి దోపిడీకి పాల్పడ్డారని, ఇది దేశంలోనే అతి పెద్ద మద్యం స్కాం అన్నారు. లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు అయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారని, ఆయనకు కల్పించిన సదుపాయాలు చూస్తే అతను ఏదో పిక్నిక్‌కు వచ్చినట్లుగా ఉందని విమర్శించారు. వర్షాలకు నగరంలో రోడ్లు గుంతలు పడ్డాయన్నారు. త్వరలోనే వీటిని పూడుస్తామన్నారు. ఈ సమావేశంలో ఎపి శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల పుస్తక నిర్వహణ తప్పనిసరి

ప్రజాశక్తి-కడియం

కడియం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గ్రామ, మండల సమాఖ్యలకు సంబంధించి శుక్రవారం సెర్ప్ అధికారులు ఆడిట్ నిర్వహించారు. డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్‌వివిఎస్.మూర్తి ఆడిట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ పుస్తక నిర్వహణ సంఘాలకు ప్రాణం వంటిదన్నారు. కార్యక్రమంలో ఆడిటర్ జయచంద్ర, డీపీఎమ్ (ఫైనాన్స్) ఎమ్ . శ్రీనివాసరావు, ఎపిఎం ఎ.నాగలక్ష్మి, సిసిలు తదితరులు పాల్గొన్నారు.